జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
భద్రాద్రి కొత్తగూడెం
శుక్రవారం | 26 | సెప్టెంబర్ | 2025 ◆ పేజీలు : 7



## స్వచ్ఛత హీ సేవ 2025 : ఎమ్మెల్యే శ్రమదానం



**టేకులపల్లి, సెప్టెంబర్ 25, ప్రజాజ్యోతి :** టేకులపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరుగుతున్న మరమ్మత్తు పనులను ఎమ్మెల్యే కోరం కనకయ్య సమీక్షించారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని ప్రతి గదిని స్వయంగా తిరుగుతూ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మల్లీశ్వరితో మాట్లాడి, పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశాలు ఇచ్చారు. తర్వాత స్వచ్ఛత హీ సేవ 2025 కార్యక్రమంలో మిగతా 2 లో...

# భర్త జాడ చెప్పని పోలీసులు... భార్య ఆవేదన...?

భర్త గల్లంతై 38 రోజులు దాటినా ఎలాంటి సమాచారం ఇవ్వకుండా పోలీసులు నిశ్శబ్దం పాటించడం భార్య త్రివేణిని కృంగదీస్తోంది. "పోలీస్ సారూ నా భర్త జాడ చెప్పరు" అంటూ అధికారులను మళ్ళీ మళ్ళీ వేడుకున్నా, ఎవరూ స్పందించకపోవడంతో ఆమె ఆవేదన ఆకాశాన్ని తాకుతోంది. ఆగస్టు 18 న చుంచుపల్లి మండలానికి చెందిన ఉరుము రామ్మూర్తి రహస్యంగా అదృశ్యమైన ఘటన స్థానికంగా కలకలం రేపుతోంది. కేసు ఎఫ్ఐఆర్ అయినప్పటికీ దర్యాప్తు పేరుతో పోలీసులు మాటలు మాత్రమే చెప్పి కాలం గడుపుతున్నారు. దీంతో గల్లంతైన రామ్మూర్తి బ్రతికే ఉన్నాడా? లేక మరేదైనా అనర్థం జరిగిందా? అన్న అనుమానాలు ముసురుకుంటున్నాయి.

● భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ప్రజాజ్యోతి



- 38 రోజులు గడిచినా జాడ లేని రామ్మూర్తి
- అప్పు వివాదం వెనుకే గల్లంతా?
- సిడిఆర్ లో కాల్స్ లేవని పోలీసుల వాదన
- నిర్లక్ష్య దర్యాప్తుపై భార్య ఆవేదన
- రామ్మూర్తి జాడపై ముసురుకున్న పలు అనుమానాలు

7 లో..

## అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా

- డ్రగ్స్ కేసులో నిందితులకు కట్టిన శిక్షపడేలా పనిచేయాలి
- సైబర్ నేరాలపై ప్రజలకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలి... జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్
- అశ్వారావుపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్



**అశ్వారావుపేట, సెప్టెంబర్ 25,ప్రజాజ్యోతి :** కోడిపందాలు, పేకాట, బెట్టింగ్ లాంటి అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి పట్టుబడిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ సూచించారు. గురువారం అశ్వారావుపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయాన్ని జిల్లా ఎస్పీ సందర్శించారు. కార్యాలయ పరిసరాలను మిగతా 2 లో...

## త్వరితగా ఇందిరమ్మ ఇళ్లు పూర్తి చేసుకోండి.

- ఇందిరమ్మ నమూనా ఇల్లు ప్రారంభం.
- ప్రజా హృదయంలో ప్రజా ప్రభుత్వం. ఎమ్మెల్యే పాయం.



**గుండాల, సెప్టెంబర్ 25, ప్రజాజ్యోతి :** ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయిన లబ్దిదారులు త్వరితగా ఇల్లు పూర్తి చేసుకోవాలని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు కోరారు గురువారం మండలంలోని వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన రైతు వేదికలో జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు ప్రజా హృదయంలో ప్రజా ప్రభుత్వం ఉందని కావాలనే కొంతమంది సోషల్ మీడియా ద్వారా అసత్యాలు ప్రచారం చేసుకోవడం తప్ప ఏమీ లేదన్నారు ప్రభుత్వం ప్రజల అవసరాలను గుర్తించి దానికి అనుగుణంగా పనిచేస్తుందని పాయం అన్నారు మొదట విడుదగా మంజూరైన 3500 గాను వివిధ దశలో పనులు నడుస్తుండగా అదనంగా మరో వెయ్యి ఇందిర ఇండ్లు మిగతా 2 లో...

# త్వరితగా ఇందిరమ్మ ఇళ్లు పూర్తి చేసుకోండి.

(మొదటి పేజీ తరువాయి...)



మంజూరయ్యాయని అందులో భాగంగా మండలంలో మొదట విడత 413 మంజూరి కాగా మరల 81 మంజూరయ్యాయని ఆయన అన్నారు వచ్చినవారు సంతోష పడడం రానివారు బాధపడడం అవసరం లేదని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు ఇచ్చే బాధ్యత ప్రజా ప్రభుత్వం తీసుకుంటుందని ఆయన అన్నారు మండలంలోని ప్రతి గ్రామంలో సిసి రోడ్లు తారు రోడ్లు వేయించామని మిగిలిపోయిన ఎలాంటి అభివృద్ధి కార్యక్రమా లైన పూర్తి చేసే బాధ్యత తను తీసుకుంటానని అన్నారు ప్రజా ప్రభుత్వం ప్రజా సంక్షేమంతో పాటు ఒకటొకటిగా అభివృద్ధి పనులను చేస్తూ ప్రజల అవసరాలను తీరుస్తున్నామని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు ఈ సందర్భంగా కొత్తగా మంజూరు అయిన రేషన్ కార్డులను పంపిణీ చేశారు 13 కళ్యాణ లక్షి షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు ఈజీఎస్ ద్వారా వ్యవసాయ కూలీలకు పనిముట్లను పంపిణీ చేశారు అనంతరం గుండాల మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో నిర్మించిన ఇందిరమ్మ ఇల్ల నమూనా భవనాన్ని అయిన ప్రారంభించారు అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు ముత్తాపురం గ్రామంలో వాటర్ షెడ్ పథకం ద్వారా వ్యవసాయ పనిముట్లను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో పిఓవీరన్న తాసిల్దార్ కాసిం ఎంపీడీవో బాలరాజు ఆర్ డబ్ల్యు ఎస్ డీఈ పద్మావతి ఆర్ అండ్ బి ఏఈ మోతిలాల్ సిఐ రవీందర్ ఎస్సై సైదా రహూప్ పార్టీ నాయకులు ముత్యమచారి ముత్తయ్య ఖదీర్ చాట్ల పద్మ దారా అశోక్ ఓకే బుచ్చయ్య మోకాళ్ళ బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛత హీ సేవ 2025 : ఎమ్మెల్యే శ్రమదానం



(మొదటి పేజీ తరువాయి...)

భాగంగా మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన శ్రమదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని, స్వయంగా శుభ్రతా కార్యక్రమం చేపట్టారు. ప్రజల్లో పరిశుభ్రత ప్రాముఖ్యత పై అవగాహన కల్పించారు. స్వయం శుభ్రతలో పాల్గొన్న అధికారులను, కార్మికులను పాల్గొన్న వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు కోరం సురేందర్, ఎంపీడీవో మల్లేశ్వరి, ఏఈ నవీన్, సీఐ బత్తుల సత్యనారయణ, ఎస్సై ఆలకుంట రాజేందర్, ఎంపీఓ గాంధీ, ఏపీవో శ్రీనివాస్, ఈసీ తిరుపతి, ఈది గణేష్, బోడ మంగీలాల్ (ఆత్మ కమిటీ చైర్మన్), మాజీ సర్పంచ్ ఇస్లావత్ రెడ్యా నాయక్, సంజయ్, సర్దార్, రవి, మధు రెడ్డి, సైదులు, తులసి రామ్, హనుమంతు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## బ్రతుకు సంబరం బతుకమ్మ

- ఐదోరోజు అట్ల బతుకమ్మతో ఆడిపాడిన ఆడపడుచులు





**అశ్వారావుపేట, సెప్టెంబర్ 25, ప్రజాజ్యోతి:** తెలంగాణ ఆడపడుచుల పండుగ బతుకమ్మ.. తెలంగాణ సంస్కృతికి ఆనవాలు బతుకమ్మ పండుగ ఈ రాష్ట్ర సాంస్కృతిక, సంపద బతుక మ్మ.. సంప్రదాయాలకు జీవన విధా నానికి ప్రతీకగా నిలుస్తుందీపండుగ. నియోజకవర్గంలో ని ప్రతీ వీధిలో ఎ క్కడ చూసినా బతుకమ్మసందడే కని పిస్తుంది.ఇక బతుకమ్మ పండుగలో అయిదోరోజు జరుపుకునే వేడుకను 'అట్ల బతుకమ్మ' అంటారు. ఈరోజు తంగేడు, గునుగు, చామంతి,మందార, గుమ్మడి పూలను అయిదంత రాలుగా పేర్చి బతుకమ్మను తయారుచేసి ఆరా ధిస్తారు. ఈ రోజు వాయనంగా పిండితో చేసిన అట్లను పెడతారు. ఆడపడచు లంతా సాయంత్రం బతుకమ్మ ఆడి, పాడి నీటిలో వదిలి ఆతర్వాత చేసిన ప్రసా దాన్ని అందరూ కలిసి తీసుకుంటారు.

# పల్లెల్లో ప్రజలతో మమేకమై కోరం సురేందర్





**టేకులపల్లి, సెప్టెంబర్25,ప్రజాజ్యోతి:** కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన దగ్గర నుండి అభివృద్ధి పనులే లక్ష్యంగా నేటి వరకు నిత్యం ప్రజల్లోనే ఉంటూ ఎమ్మెల్యే కోరం కనకయ్య చొరవతో మండలంలో అనేక అభివృద్ధి పనులను మంజూరు చేయించి ప్రజల గుండెల్లో స్థానాన్ని సంపాదించిన ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్. టేకులపల్లి మండలంలో ప్రతి రోజు వీలైనంత సమయాన్ని ప్రజలకు కేటాయిస్తూ, ఎండా, వానా, రాత్రి, పగలు అనే తేడా లేకుండా, ఆరోగ్యం సైతం లెక్క చేయకుండా కార్యకర్తలకు అండగా ఉంటూ, దాదాపు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలను సందర్శించిన కోరం సురేందర్. నిత్యం ప్రజల్లో ఉం టూ వారి అవసరాలను అడిగి తెలుసుకుని, ఎమ్మెల్యే కోరం కనకయ్య దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నారు. గురువారం టేకులపల్లి మండలం ఆర్సీపేట (పి), పాతర్లగడ్డ గ్రామం, 9వ మైల్ గ్రామ పంచాయతీ, చుక్కాలబోడు గ్రామ పంచాయతీ, కోయగూడెం (పి), గంగాపురం గ్రామాలను సందర్శించిన ఆయన స్థానిక ప్రజలతో కలిసి కాలినడకన గల్లీ గల్లీ తిరిగి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. లో లెవెల్ చక్రటపు వంతెనలు నిర్మాణం కోసం ఎమ్మె ల్యే కోరం కనకయ్య దృష్టికి తీసుకెళ్లి వీలైనంత తొందరగా మంజూరు అ య్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మా పల్లెల్లోకి వచ్చి మమల్ని అమ్మా, అన్నా అని ఆప్యాయంగా పలకరిస్తూ, ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకుంటూ, శుభ కార్యాల కు, అ శుభ కార్యాలకు హాజరవుతూ, మంచి, చెడులను అడిగి తెలుసుకొని వాటిని పరిష్కరిస్తున్న మీకు కృతజ్ఞతలు అంటూ హర్షం వ్యక్తం చేశారు ప్రజలు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈది గణేష్,భూక్యా సర్దార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పేరుతో జరుగుతున్న విధ్వంసం ఆదివాసీల జీవితాల పట్ల శాపం

- తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం మండల అధ్యక్షులు దుబ్బా గోవర్ధన్



**పినపాక, సెప్టెంబర్ 25(ప్రజాజ్యోతి ):** అభివృద్ధి పేరుతో జరుగుతున్న విధ్వంసం ఆదివాసీల జీవితాల పట్ల శాపంగా మారిందని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘ మండల అధ్యక్షుడు దుబ్బా గోవర్ధన్ అన్నారు. గురువారం పినపాక మండలం సీతారాంపురం గ్రామంలో జరిగిన ఆదివాసీ గిరిజన సంఘం సమావేశం లో ఆయన మాట్లాడారు. ఇప్పటికీ ఆదివాసీ గ్రామాల్లో సరైన రహదారులు లేక ఆదివాసీలు రోగాలు వచ్చినా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇవన్నీ ప్రస్తుత ప్రభుత్వాలకు కనిపించడం లేదా అంటూ మండిపడ్డారు. నేటికీ విద్య, ఉద్యోగ, ఉపాధి, వైద్యావకాశాలుగానీ, కనీస మౌలిక సదుపాయాలుగానీ ఆదివాసి గ్రామాల్లోకి అందుబాటులోకి రాలేదన్నారు. రోజురోజుకు ఆదివాసీలు తమదైన ప్రత్యేక ఆచార వ్యవహారాలను, హక్కులను కోల్పోతున్నారని తాము పోరాడి సాధించుకున్న హక్కులు క్రమంగా ఒక్కొక్కటిగా కనుమరుగవుతున్నాయన్నారు. ఐదవ షెడ్యూల్ లో ఈ ఆదివాసీ గ్రామాలు లేకపోవడం వల్ల గిరిజన చట్టాలు చట్టాలు అమలు కావడం లేదన్నారు.ఆదివాసీ హక్కుల కోసం, ఆత్మగౌరవం కోసం, తమ సంస్కృతీ సంప్రదాయాల పరిరక్షణ కోసం సాయుధ రైతాంగ పోరాటం ఫలితంగా ఆదివాసీలు అనేక హక్కులు సాధించుకున్నారన్నారు. ఆ ఉద్యమాల ఫలితంగా 1 ఆఫ్ 70 చట్టం, పెసా చట్టం, 2006 అటవీ హక్కుల చట్టాలు ఆదివాసీలు సాధించుకోగలిగారన్నారు.కానీ, ఆచరణలో అవి అమలు కావడంలేదన్నారు. ప్రతి ఒక్కరూ జల్ జంగిల్ జమీన్ అన్న కొమరం భీమ్ నినాదంతో ఉద్యమించి హక్కులు సాధించుకోవాలన్నారు.అడవులు, అటవీ వనరులు, ఖనిజాలనూ కార్పొరేట్లకు ధారాదత్తం చేసే ప్రయత్నం మోదీ ప్రభుత్వం చేస్తోందన్నారు. ఆదివాసి గిరిజనులను అడవుల నుంచి గెంటివేయాలన్న బిజెపి ఎత్తుగడలు ఆదివాసీల నెత్తిన కత్తిలా వేలాడుతూనే ఉందన్నారు. పెసా, అటవీ హక్కుల గుర్తింపు చట్టాలు ఆటంకంగా ఉన్నందున వీటిని నిర్దాక్షిణ్యంగా రద్దుచేయడానికి అటవీ సంరక్షణ నియమాల పేరుతో 2023లో తీసుకొచ్చిన చట్టంతో ఆదివాసీలు ఇప్పటివరకు పోరాడి సాధించుకున్న అన్ని హక్కులూ అణచివేతకు గురౌతాయన్నారు. ఓవైపు పోడు భూముల్లో అటవీ అధికారులు దౌర్జన్య కాండ చేస్తున్నారని మండిపడ్డారు. ప్రతి గ్రామంలో కమిటీలు వేసి గిరిజన సంఘాలను బలోపేతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి మడివి రమేష్, కరకగూడెం సిపిఎం మండల కార్యదర్శి కాంతారావు, తదితరులు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా



(మొదటి పేజీ తరువాయి...)

పరిశీలించిన ఆయన అక్కడ ఉన్న పోలీస్ అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలపై స్టేషన్ కు వచ్చే బాధితులకు వారి సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేయాలన్నారు. అంతర్రాష్ట్ర దొంగల ముఠాల కదలికలపై అప్రమత్తంగా ఉంటూ దొంగతనాల కట్టడికి కృషి చేయాలని రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి ప్రమాద నివారణ చర్యలను చేపట్టాలన్నారు. సర్కిల్ పరిధిలోని ప్రతి ప్రదేశంలో "నేను సైతం" కార్యక్రమంలో ప్రజలను భాగస్వాములను చేస్తూ సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. సైబర్ నేరగాళ్ల వలలో పడి ప్రజలు మోసపోకుండా ఎప్పటికప్పుడు వారికి అవగాహన కల్పించాలన్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ లో పనిచేసే అధికారులు సిబ్బందిని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిఐ నాగరాజు, ఎస్ ఐ లు యాయాతి రాజు, రామ్మూర్తి, అఖిల, దమ్మపేట ఎస్ ఐ సాయి కిషోర్ రెడ్డి, పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

## కొత్త వ్యక్తులు వచ్చిన, అనుమానాస్పదంగా ఉన్న సమాచారం ఇవ్వండి

- సీఐ వెంకటేశ్వరరావు



**పినపాక, సెప్టెంబర్ 25 ( ప్రజాజ్యోతి) :** నిషేధిత సీపీఐ (మావోయిస్టు) పార్టీ 21వ ఆవిర్భావ వార్షికోత్సవం సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసేందుకు పినపాక మండల పరిధి లోగల ఈ బయ్యారం, జానంపేట, సీతారాంపురం, పాండురంగాపురం గ్రామాల్లో పోలీసులు సీఐ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో వాహన తనిఖీలు నిర్వహించారు.తెలంగాణ లోకి ప్రవేశిస్తున్న ప్రతి వాహనాన్ని పూర్తిగా పరిశీలిస్తున్నారు. గ్రామాల్లోకి కొత్త వ్యక్తులు వచ్చినా, అనుమానాస్పదంగా సంచరించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని పోలీసులు సూచించారు. మావోయిస్టు వారోత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ చర్యలకు ఆస్కారం లేకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా ఈ తనిఖీలు చేపట్టామని సీఐ తెలిపారు. ఈ తనిఖీల్లో ఎస్సై సురేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# భద్రాద్రి రామయ్యకు వైభవంగా నిత్యకల్యాణం





▶ స్వామి వారిని దర్శించుకున్న కర్ణాటక సీఆర్పీఎఫ్ ఐజీ విపుల్ కుమార్

**భద్రాచలం, సెప్టెంబరు 25, ప్రజాజ్యోతి :** భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని కర్ణాటక సీఆర్పీఎఫ్ ఐజీ విపుల్కుమార్ దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ మర్యాదతో స్వాగత పలికారు. అనంతరం ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఆయనకు వేద ఆశీర్వచనం అందజేసి దేవస్థానం తరపున జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలను ఆలయ ఏఈవో శ్రావణ్ కుమార్ అందజేశారు. ఆదేవిధంగా శ్రీ సీతారామచంద్రస్వామి వారి నిత్యకల్యాణం వైభవంగా జరిగింది. విశ్వక్సేనార్చన, పు ణ్యాహావచనం, కంకణధారణ, జీలకర్రబెల్లం, మాంగల్యధారణ, వేద ఆశీర్వచనంను వైదిక సిబ్బంది నిర్వహించారు.

## పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేవారు

## గ్రంథాలయాలను ఉపయోగించుకోవాలి: సబ్ కలెక్టర్

**భద్రాచలం, సెప్టెంబరు 25,ప్రజాజ్యోతి :** పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేవారు స్థానిక గ్రంథాలయాలను యువత ఉపయోగించుకోవాలని భద్రాచలం సబ్కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ అన్నారు. భద్రాచలంలో గురువారం స్థానిక శాఖ గ్రంథాలయంను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా గ్రంథపాలకుడు జానీని ఇక్కడ కల్పిస్తున్న సౌకర్యాలు, పోటీ పరీక్షలకు అందుబాటులో ఉన్న పుస్తకాలు, ఫర్నీచర్ ఇతర వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సబ్కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా తగిన విధంగా గ్రంథాలయ నిర్వహణకు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు దనియాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఘనంగా దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జన్మదిన వేడుక



**చర్ల, సెప్టెంబర్ 25:(ప్రజా జ్యోతి):** చర్ల మండలంలో గురువారం మండల బీజేపీ కార్యాలయంలో జరిగిన పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమం జిల్లా కౌన్సిల్ మెంబర్ బాబా పాహీం అధ్యక్షతన జరుగగా చర్ల మండల అధ్యక్షులు నూప రమేష్ మాట్లాడుతూ 1916 సెప్టెంబర్ 25న మధుర జిల్లాలోని నాగ్లా చంద్రభాన్ గ్రామంలో దీన్ దయాళ్ జన్మించారు అని ఆయన పూర్తి పేరు దీన్ దయాళ్ ఉపాధ్యాయ అని కానీ ఆయనను కుటుంబం ముద్దుగా దీన అని పిలిచేదనీ పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ ఆలోచనలు భారతీయత, ధర్మం, ధర్మరాజ్యం అంత్యోదయ భావనలలో చూడవచ్చు అని అంత్యోదయ అనే పదం గాంధేయ నిఘంటువుకు చెందినది అయినప్పటికీ అది పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ ఆలోచనలలో అంతర్లీనంగా ఉంది అని అన్నారు .అందరికీ విద్య 'హర్ హత్ కోకం, హర్థేత్ కోపాని' అనే ఆయన దృక్పథం ఆయన ఆర్థిక ప్రజాస్వామ్య భావనలో పరాకాష్టకు చేరుకుంది అని ఆర్థిక ప్రజాస్వామ్యం గురించి ఆయన తన ఆలోచనను వివరిస్తూ "అందరికీ ఓటు రాజకీయ ప్రజాస్వామ్యానికి మూలస్తంభం అయితే, అందరికీ పని చేయడం ఆర్థిక ప్రజాస్వామ్యానికి కొలమానం అని పెద్ద ఎత్తున పరిశ్రమల ఆధారిత అభివృద్ధి కేంద్రీకరణ గుత్తాధిపత్యం అనే ఆలోచనలను వ్యతిరేకిస్తూ ఆయన స్వదేశీ వికేంద్రీకరణను సమర్థించారు అని అన్నారు .ఉపాధి అవకాశాన్ని తగ్గించే ఏ వ్యవస్థ అయినా అప్రజాస్వామికమని ఆయన అన్నారు అని మూలధనం అధికారం వికేంద్రీకరించబడే సామాజిక అసమానతలు లేని వ్యవస్థను ఆయన సమర్థించారు అని అన్నారు .అందరికీ స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం (ధర్మరాజ్యం), భారతీయ సంస్కృతి పునాదిపై బలమైన సంపన్నమైన భారత దేశాన్ని నిర్మించడం పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ ఆశయం అని అన్నారు .ఈ కార్యక్రమం లో చర్ల మండల నాయకులు ప్రధాన కార్యదర్శి ఇర్ప సుబ్బారావు, పొడియం నరసింహ, జిల్లా కార్యవర్గ సభ్యులు గునూరి రమణ, మండల ఉపాఅధ్యక్షులు ముత్తారపు శ్రీనివాస చారి, చింతూరి విశ్వనాథం, బంధా మధు, కార్యదర్శి కుప్పా మాధవరావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రిలో ...

# గోదావరి పురోహితుల మాయ

- మనిషికో రేటు....వాళ్ళ రూటే సపరేటు

**భద్రాచలం టౌన్ సెప్టెంబర్ 25 ప్రజా జ్యోతి:** దక్షిణ అయోధ్య గా విరాజిల్లుతున్న భద్రాచల దివ్య క్షేత్రంలో అస్థికలు కలపడానికో మాసికం, తద్దినం తదితర పిత్రృ కార్యాలు చేసుకోవడానికి వచ్చారా అయితే మీరు దోపిడీకి గురైనట్లే.....ఇక్కడ పురోహితుల దందా అంతా ఇంతా కాదు. ఇది తెలియక ఎవరైనా చనిపోయిన పెద్దలకు కార్యక్రమాలు చేసుకోవడానికి భద్రాచలం వస్తే గోదావరి తీరంలో ఉన్న అయ్యగార్లు తాగిన మత్తులో అసలు మంత్రాలు చదవకుండా ప్రజలను మోసం చేస్తున్నారనే ఆరోపణలు వెల్లు వెత్తు తున్నాయి. అంతే కాకుండా పావన గోదావరి నది తీరంలో గుట్కాలు తింటు, సిగరెట్లు తాగటం.. దూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అత్యంత నమ్మకంతోని గోదావరి తీరానికి వస్తే వాళ్ళు మాత్రం సిండికేటై ప్రజలనుండి దోచుకుంటున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. పైగా ఎవరైనా అడిగితే కర్మలు జరిపించే బ్రాహ్మణులను సంతృప్తి పరచాలని, వారు శాపం పెడితే మీ కుటుంబం చిన్నాభిన్న మవుతుందని శాపనార్థాలతో భయభ్రాంతులకు గురి చేస్తున్నట్లు భక్తులు విమర్శిస్తున్నారు. మేం అయ్యగార్లం మా ఆశీస్సులు ఉంటే మీ ఇంట్లో చనిపోయిన వారి ఆత్మలు శాంతిస్తాయని సెంటిమెంట్ డైలాగులు వదులుతున్నారు. అస్తికలు నిమజ్జనం, 11 నెలల బియ్యం ఇస్తే రూ.5వేల పైమాటే. ఒకవేళ బ్రతిమిలాడి కాస్త తగ్గిస్తే వెంటనే బ్రాహ్మణుడికి స్వయంపాకం, వస్త్ర దానం, భూదానం, అంటూ చేయించినందుకు ఇంకో రూ. 2 నుండి రూ.3వేలు వసూలు చేస్తున్నారని భక్తులు వాపోతున్నారు. పేద ప్రజలు వారి బంధువులను కోల్పోయి బాధతో ఉండి కాశి, గయా లాంటి దూర ప్రదేశాలకు వెళ్లలేక కనీసం వారి ఆస్తికలు గోదావరిలో కలపటం కోసం భద్రాచలం రావడానికి కూడా బాధపడుతూ వెనుతిరుగుతున్నట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. కావున దీనిపైన హిందూ సంఘాలు, దేవాదాయ శాఖ, భద్రాచలం గ్రామపంచాయతీ అధికారులు స్పందించి ఈ గోదావరి దగ్గర పిత్రృకార్యాలు చేసే బ్రాహ్మణుల దోపిడీని అరికట్టాలని కోరుకుంటున్నారు.

### ››› పేరు చెప్పడానికి ఇష్టపడని ఓ బాధితుడు...

మా దగ్గర అస్థికలు కలపడానికి రూ. 4వేలు తీసుకున్నారు. పైగా స్వయం పాకం, వస్త్రదానం, భూదానం, సువర్ణ దానం, గోదానం అంటూ మరో రూ. 2వేలు బలవంతంగా వసూలు చేశారు. మా దగ్గర చార్జీలకు కూడా డబ్బులు లేవని ఎన్నివిధాలుగా వేడుకున్నా విడిచిపెట్టకుండా బ్రాహ్మణుడు సంతోషంగా ఉండాలి లేదంటే ఖచ్చితంగా శాపం తగులుతుందని భయపెట్టారు. భయం తో నా దగ్గర లేక మా బంధువుల దగ్గర అప్పుచేసి ఇచ్చాను. దయచేసి కరకట్ట దగ్గర ఉండే పురోహితులు ఆగడాలను అధికారులు అడ్డు కట్ట వేయాలని, పార్కింగ్ టెండర్ కొబ్బరికాయల టెండర్, చెప్పుల స్టాండ్ టెండర్ అని చిన్నచిన్న వాటి దగ్గర ప్రభుత్వం నియంత్రణ ఉన్నప్పుడు వేలాది రూపాయలు దోచుకుంటున్న గోదావరి కరకట్ట పైన కూడా ప్రభుత్వ నియంత్రణ చేసి టెండర్ విధానాన్ని అమలు చేసి, ప్రతి కార్యానికి ఒక ధరను నిర్ణయించాలని, లేదంటే మా కార్యాలను మా కుల పూజారులతో మేమే చేసుకుంటాం. మా ఊళ్ళో చాలామంది అర్చకులు ఉన్నారు. వారికి రూ. 500/–లు ఇస్తే చాలు. ఏదో పుణ్యక్షేత్రం కదా అని వస్తే వీళ్ళ దోపిడీ ఇలా ఉంది.

### ››› దయచేసి గోదావరి దగ్గర డబ్బుల దోపిడీ ఆపండి మహా ప్రభో....

గతంలో కూడా ఇలా ఎంతోమంది మొరపెట్టుకున్న అధికారులు ఎవరూ స్పందించలేదు ఇప్పటికైనా స్పందిస్తారని.. బ్రాహ్మణుల దోపిడికి కట్టడి చేస్తారని ఆశిస్తున్నామని వాపోయాడు ఓ బాధితుడు.

## ఘనంగా దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి



**బూర్గంపహాడ్, సెప్టెంబర్25 (ప్రజా జ్యోతి):** బూర్గంపహాడ్ మండలం పినపాక పట్టినగర్ గ్రామంలో బీజేపీ సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ బానోత్ వెంకట్ ఆధ్వర్యంలోదీన్‌దయాల్ ఉపాధ్యాయ జయంతిని గురువారం నిర్వహించారు.ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు.అనంతరం మొక్కను నాటారు. వెంకట్ మాట్లాడుతూ.. గ్రామం అభివృద్ధి చెందితే దేశం అభివృద్ధి చెందుతుందని తెలిపిన వ్యక్తి దీన్‌దయాళ్ అని కొనియాడారు. ఆయన చరిత్రను ప్రతీ ఒక్కరు చదవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు భూక్యా సీతారామ్ నాయక్, కొట్టె శ్రీను, భూక్య వినోద్, భూక్యా రాజ, బానోత్ నాగేష్, బానోత్ నరేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఐశ్వర్య ప్రధానయని... గజలక్ష్మీ అలంకారం



**భద్రాచలం, సెప్టెంబరు 25,ప్రజాజ్యోతి :** భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ దేవి శరన్నవరాత్రోత్సవప్రయుక్త విజయదశమి వేడుకల్లో భాగంగా గురువారం అమ్మవారు గజలక్ష్మీ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. క్షీరసాగర మదనంలోనుంచి ఉద్భవించిన గజలక్ష్మీ అమ్మవారు ఇంద్రునికి అమరాధిపత్యాన్ని ప్రసాదించారు. గజలక్ష్మీ అమ్మవారిని ఆధారించాలని వైదిక సిబ్బంది అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా సామూహిక కుంకుమార్చన, విష్ణు వివరించారు. సహస్రనామ పారాయణం, బాలకాండ పారాయణంను వైదిక సిబ్బంది పఠించారు. చిత్రకూట మండపంలో శ్రీరామాయణ పారాయణం కొనసాగుతోంది. నేడు అమ్మవారు ధనలక్ష్మీ అలంకారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు.

## గ్రీన్ భద్రాద్రి సేవలు ప్రశంసనీయం

- సబ్ జైల్ సూపరింటెండెంట్ జె.ఉపేందర్



**భద్రాచలం టౌన్, సెప్టెంబర్ 25, ప్రజా జ్యోతి:** గ్రీన్ భద్రాద్రి సేవలు ప్రశంసనీయమని భద్రాచలం స్పెషల్ జైల్ సూపరింటెండెంట్ జే ఉపేందర్ అన్నారు. గురువారం భద్రాచలం స్పెషల్ సబ్ జైల్ ప్రాంగణంలో గ్రీన్ భద్రాద్రి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం మాట్లాడుతూ గ్రీన్ భద్రాద్రి గత 14 ఏళ్లుగా నిరంతరం హరిత యజ్ఞం కొనసాగిస్తూ, మొక్కలు నాటడమే కాక వాటిని శ్రద్ధగా సంరక్షిస్తూ ఎన్నో కష్టాలు పడుతూ పర్యావరణాన్ని పరిరక్షిస్తున్నారని ప్రశంసించారు. వారి సేవలకు ప్రత్యక్ష నిదర్శనం భద్రాచలంలో కనిపిస్తున్న పచ్చదనమని, భక్తులు, పట్టణ ప్రజలకు మరిన్ని ఉపయోగకరమైన కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. అలాగే గ్రీన్ భద్రాద్రి సేవలకు ఎల్లప్పుడూ తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ భద్రాద్రి అధ్యక్షురాలు చిట్టే లలిత, కో ఆర్డినేటర్ పామరాజు తిరుమలరావు, విశ్రాంత ప్రిన్సిపల్ తిప్పన సిద్దులు, పాస్ట్ ప్రెసిడెంట్ పల్లింటి దేశప్ప, కామిశెట్టి కృష్ణార్జునరావు, బిర్రు సుధాకర్, రామరాజు, దాసరి శేఖర్, సబ్ జైల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఫారెస్ట్ అధికారులు పత్తి చేను రాత్రికి రాత్రే ధ్వంసం



**టేకులపల్లి, సెప్టెంబర్25,ప్రజాజ్యోతి:** టేకులపల్లి మండల పరిధిలోని ముర్ల పాడు బీట్ లో ఒక ఎకరం చేనులో పత్తిపంటను ఫారెస్ట్ అధికారులు రాత్రికి రాత్రే తొలగించినట్లు గురువారం రైతులు తెలుపుతూ ఆవేదన వ్యక్తం చేశారు. ఆళ్లపల్లి మండలం రాయపాడుకు చెందిన ఊకే నాగేశ్వరరావుకు చెందిన ఒక ఎకరం భూమిలో పత్తి సాగు చేశారు. బుధవారం రాత్రి ఫారెస్ట్ అధికారులు వచ్చి చేనులో పత్తి మొక్కలను పీకేశారు. అంతేకాకుండా పట్టా భూమిలో ఉన్న పత్తిచేనును కూడా తీసేశారని రైతు తెలిపారు.స్థానిక ప్రజా ప్రతినిధులు పట్టించుకుని న్యాయం చేయాలని రైతులు కోరారు.

## స్వచ్ఛత హి సేవ కార్యక్రమం

- ప్రజల్లో పరిశుభ్రతపై చైతన్యం కలిగించారు.




**పాల్వంచ(రూరల్),సెప్టెంబర్ 25, ప్రజా జ్యోతి:**స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ "ఏక్ గంట – ఏక్ దిన్ – ఏక్ సాత్" నినాదాన్ని పాటిస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని మండల ప్రత్యేక అధికారి జి. శ్రీనివాస్(జిల్లా ఆడిట్ ఆఫీసర్) సూచించారు.జగన్నాధపురం పెద్దమ్మతల్లి గుడి వద్ద చెత్త తొలగింపు,మొక్కల నాటకం చేపట్టి ప్రజల్లో పరిశుభ్రతపై చైతన్యం కలిగించారు.ప్రభుత్వ కార్యాలయాలు,విద్యాసంస్థలు, ఆలయాలు, గృహాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే సమాజం ఆరోగ్యంగా నిలుస్తుందని, ఆరోగ్యకరమైన సమాజంతోనే అభివృద్ధి సాధ్యమని ఆయన అన్నారు.ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని,తడి చెత్త – పొడి చెత్తను వేరుగా ఇవ్వాలని సూచించారు.అనంతరం స్వచ్ఛ సంకల్పం నెరవేర్చడానికి హాజరైన ప్రతి ఒక్కరు ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయభాస్కర రెడ్డి,సిడిపిఓ లక్ష్మీ ప్రసన్న,ఎంపీఓ చెన్నకేశవులు,ఏపీవో పోరండ్ల రంగా,ఈసీ పుల్లయ్య,కార్యదర్శి కృష్ణవేణి,కమ్యూనిటీ కోఆర్డినేటర్ శ్రీను,టి.ఏ.శ్రీను, శంకర్ పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ జటాయువు ఆధ్వర్యంలో ఫార్మాసిస్ట్ డే వేడుకలు



**భద్రాచలం టౌన్, సెప్టెంబర్ 25 ప్రజా జ్యోతి:**లయన్స్ క్లబ్ ఆఫ్ జటాయువు ఆధ్వర్యంలో గురువారం ఫార్మాసిస్ట్ డేను పురస్కరించుకొని ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. క్లబ్ అధ్యక్షుడు నక్క వెంకన్న ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సభ్యుడు లయన్ కామేష్ పుట్టినరోజును ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కామేష్‌తో పాటు విజయసాయిరెడ్డి మరికొందరు రక్తదానం చేసి సమాజానికి ఆదర్శంగా నిలిచారు. ప్రపంచ ఫార్మాసిస్ట్ డే సందర్భంగా స్థానిక ఫార్మాసిస్ట్ దుర్గపు నాగరాజును లయన్స్ క్లబ్ సభ్యులు సన్మానించారు. ఆయన సేవలను గుర్తించి క్లబ్ అభినందనలు తెలిపింది.ఈ కార్యక్రమంలో లయన్స్ శాంతరావు, కామేష్, విజయభాస్కర్ రెడ్డి, ఆర్ అండ్ బి శ్రీను, బ్యాంకు రెడ్డి, మహేంద్ర, కటుకూరి ప్రభాకర్ గుప్తా, శ్రీనివాస్ రావు, రమణ, దత్తు తదితరులు పాల్గొన్నారు.

## దసరాకు ప్రత్యేక ఆర్టీసీ బస్సులు

- ప్రయాణికులకు అదనపు అవకాశాలు

**భద్రాచలం టౌన్, సెప్టెంబర్ 25 ప్రజా జ్యోతి:**దసరా పండుగ రద్దీ దృష్టిలో ఉంచుకొని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ప్రత్యేక సర్వీసులను 27 సెప్టెంబర్ నుండి అక్టోబర్ 6 వరకు నడిపేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని రీజనల్ మేనేజర్ ఎ సరిరామ్ తెలిపారు. ప్రయాణాలను సులభతరం చేయడానికి డీలక్స్, సూపర్ లగ్జరీ, లహరి ఏ సీ, లహరి నాన్–ఏసీ మరియు రాజధాని బస్సులలో ప్రయాణించే ప్రయాణికులకు ప్రత్యేక లక్కీ డ్రా ద్వారా అదనపు అవకాశాలు కూడా అందుబాటులో ఉంటాయని ఆయన పేర్కొన్నారు. ప్రయాణికులు తమ టికెట్ వెనుక పేరు, ఫోన్ నంబర్, చిరునామాను నమోదు చేసి, బస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక లక్కీ డ్రా బాక్స్‌లో వేయాలన్నారు. లక్కీ డ్రా కార్యక్రమం అక్టోబర్ 8న రీజనల్ మేనేజర్ కార్యాలయంలో నిర్వహించబడుతుందని, ఈ డ్రాలో ఎంపికైన వారికి నగదు బహుమతులను అందజేస్తామన్నారు. పండుగ సందర్భంగా సురక్షిత, సుఖవంతమైన ప్రయాణం కోసం ఆర్టీసీ బస్సులను ఎంచుకోవాలని, అదనంగా లక్కీ డ్రా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన ప్రజలకు సూచించారు.

# జాతీయ కార్యవర్గ సభ్యులుగా మరోసారి కూనంనేని ఎన్నిక

- తొలిసారి జాతీయ కౌన్సిల్ సభ్యులుగా సాబీర్ పాషా ఎంపిక
- ఐదు రోజులు కొనసాగిన సిపిఐ 25వ జాతీయ మహాసభలు
- హర్షం వ్యక్తం చేసిన పార్టీ శ్రేణులు





**కొత్తగూడెం, సెప్టెంబర్ 25(ప్రజా జ్యోతి):**ఐదు రోజులపాటు పంజాబ్ రాష్ట్రంలోని చండీఘర్లో జరిగిన సిపిఐ 25వ జాతీయ మహాసభలు గురువారంతో ముగిశాయి. ఈ మహాసభకు భద్రాద్రి జిల్లా నుంచి తొమ్మిదిమంది ప్రతినిధులుగా పాల్గొన్నారు.గురువారం జరిగిన జాతీయ సమితి ఎన్నికల్లో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే, కొత్తగూడెంకు చెందిన కూనంనేని సాంబశివరావు జాతీయ కార్యవర్గ సభ్యులుగా తిరిగి ఎన్నికయ్యారు. జిల్లా సిపిఐ కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషాకి తొలిసారిగా జాతీయ సమితి సభ్యులుగా ఎన్నికయ్యారు. జాతీయ కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైన కూనంనేని ఐదు దశాబ్దాలుగా సీపీఐలో కీలకపాత్ర పోషిస్తున్నారు. 2005 నుంచి 2009 వరకు ఉమ్మడి ఖమ్మం జిల్లా కార్యదర్శిగా పనిచేశారు. 2009లో కొత్తగూడెం నియోజకవర్గం నుంచి పోటీ చేసి గెలిశారు. తిరిగి 2023లో కొత్తగూడెం నియోజకవర్గం నుంచి ఎన్నికై ప్రస్తుతం ఎమ్మెల్యేగా, రాష్ట్ర కార్యదర్శిగా కూనంనేని కొనసాగుతున్నారు. జాతీయ సమితి సభ్యులుగా తొలిసారిగా ఎన్నికైన సాబీర్ పాషా విద్యార్థి దశ నుండి కమ్యూనిస్టు పార్టీలో చురుకైన పాత్ర పోషించి యువజన నాయకునిగా, కార్మిక ఉద్యమాల్లో తనదైన భూమిక పోషించారు. 1995లో ఏఐఎస్ఎఫ్ కొత్తగూడెం కార్యదర్శిగా పనిచేస్తూ సిపిఐ సభ్యత్వం తీసుకున్నారు. ఏడు సవత్సరాల పాటు విద్యార్థి విభాగం ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శిగా విధులు నిర్వహించారు. 2001లో ఏఐఎస్ఎఫ్ ఉమ్మడి ఏపి రాష్ట్రకార్యదర్శిగా బాధ్యలు చేపట్టారు. పార్టీ అవసరాల నిమిత్తం 2002 కొత్తగూడెం పట్టణ సిపిఐ కార్యదర్శిగా ఎంపికయ్యారు. 2005 నుండి 2010 వరకు కొత్తగూడెం మున్సిపల్ వైస్ చైర్మన్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన ఆయన 2009–2017వరకు ఉమ్మడి ఖమ్మం జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శిగా పని చేసిన ఆయన జిల్లా ఏర్పడిన నాటి నుంచి కార్యదర్శిగా కొనసాగుతున్నారు. అయన జాతీయ సమితిసభ్యులుగా ఎంపికకావడం పట్ల పలువురు హర్యంవ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ చిన్ననాటి నుండి వామపక్ష భావాజాలంతో పెరిగిన తనను పార్టీ గుర్తించిందని, తనపై పెట్టిన పెద్ద బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించి పార్టీ పురోభివృద్ధి కృషి చేయనున్నట్లు తెలిపారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆకస్మిక తనిఖీ

- తనిఖీ చేసిన బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ డిప్యూటీ సెక్రటరీ హేమచంద్ర





**చర్ల, సెప్టెంబర్ 25(ప్రజా జ్యోతి ):**చర్ల మండలంలో గురువారం మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ డిప్యూటీ సెక్రటరీ హేమచంద్ర ఆకస్మిక తనిఖీ చేసారు .హేమ చంద్ర మాట్లాడుతూ శుక్రవారం జరగబోయే పేరెంట్స్ టీచర్ మీటింగ్ ఘనంగా నిర్వహించాలని కళాశాలకు తల్లిదండ్రులు సందర్శించి పిల్లల యొక్క ప్రగతి – పాటవాలను తెలుసుకోవాలని అన్నారు బోర్డు సెక్రటరీ కృష్ణా ఆదిత్య ఆదేశాల ప్రకారం కళాశాలలో సీసీ కెమెరాలు కళాశాల అభివృద్ధి కొరకు నిధులను వెచ్చించి విద్యార్థుల అభ్యున్నత కొరకు ఫిజిక్స్ వాలా లాంటి ఆన్లైన్ తరగతులను నిర్వహిస్తూ పిల్లలను వివిధ రంగాలలో అభివృద్ధి చెందే విధంగా కృషి చేస్తున్నారని అన్నారు .కనుక ప్రభుత్వ జూనియర్ కళాశాల చర్ల లో చదువుతున్న పేద పిల్లలందరూ ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని జీవితంలో స్థిరపడాలని అన్నారు .ఈ పేరెంట్స టీచర్స్ మీ టింగ్ ఏర్పాట్లను స్వయంగా పరిశీలించి సంతృప్తిని వ్యక్తపరిచారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రిన్సిపల్ శ్రీమతి జయ శ్రీ, కళాశాల లెక్చరర్స్ నందికొండ వెంకన్న, శెట్టి ప్రసాద్, దీప, నవీన్, ప్రభాకర్, గంగరాజు,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## పెద్దమ్మగుడిలో వైభవంగా అమ్మవారి ఉత్సవాలు




**పాల్వంచ(రూరల్),సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి):**పాల్వంచ మండలం కేశవాపురం–జగన్నాధపురం గ్రామంలోని శ్రీ కనకదుర్గ దేవస్థానం (పెద్దమ్మ గుడి)లో జరుగుతున్న శరన్నవ రాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధల నడుమ కొనసాగుతున్నాయి. 4వ రోజు అమ్మవారు భక్తులకు శ్రీ గాయత్రీదేవి అలంకారంలో దర్శనమిచ్చారు.సాయంత్రం భక్తిగీతాలు,నాటికలు నిర్వహించగా,ఈరోజు శుక్రవారం అమ్మవారికి అష్టోత్తర కలశాభిషేకం (108 కలశములు) జరగనుంది.5వ రోజు అమ్మవారు శ్రీ మహాలక్ష్మీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు.

## భద్రాచలంలో శ్రీదేవి శరన్నవరాత్రుల్లో భరతనాట్య ప్రదర్శన



**భద్రాచలం (టౌన్), సెప్టెంబర్ 25, ప్రజా జ్యోతి:** భగవాన్ దాస్ కాలనీలో శ్రీదేవి శరన్నవరాత్రుల వేడుకల్లో భాగంగా అమ్మవారిని అన్నపూర్ణ దేవిగా అలంకరించి ప్రత్యేక దర్శనం కల్పించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన భరతనాట్య నృత్య ప్రదర్శన భక్తులను అలరించింది. నటరాజ క్లాసికల్ డాన్స్ ఇన్స్టిట్యూషన్ నాట్యాచారిణి లక్ష్మి లిఖిత ఆధ్వర్యంలో చిన్నారులు సుందరమైన నృత్యాలతో అందర్నీ మంత్రముగ్ధుల్ని చేశారు. హాసిని, కృతిక, కార్తీక, దీక్ష, తనుశ్రీ, వేక్షిత, తనుజ, దీక్షిత, ప్రహాసిని, ఆముక్త మాల్యద వంటి 4 ఏళ్ల నుంచి 8 ఏళ్ల వయసు గల చిన్నారులు సాంస్కృతిక వైభవాన్ని చాటుతూ శ్రావ్యమైన నృత్యాలతో భక్తుల కరతాళ ధ్వనులు అందుకున్నారు. అనంతరం కమిటీ సభ్యులు, భక్తులు చిన్నారులను సత్కరించి చిరు బహుమతులు అందజేశారు. శుక్రవారం ఉదయం 10:30 గంటలకు ఆలయ ప్రాంగణంలో ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. భగవాన్ దాస్ కాలనీలో మాజీ ఎమ్మెల్యే కుంజ సత్యవతి స్వగృహ సమీపంలో జరగనున్న ఈ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేయనున్నారు.ఈ కార్యక్రమంలో కుంజా ధర్మా, భూక్యా రంగా, ముగడ హరినాథ్, ఎస్కే సిరాజ్, ప్రియ, నాగేశ్వరరావు, సుదర్శన్, రామాచారి, సున్నం భూలక్ష్మి , తెల్లం సునీత, స్వరూప, సుశీల, లీలావతి, ప్రియాంక, రమణమ్మ, కృష్ణ ప్రియ, ఉష, వాణి, రమణ, కమల, యశోద, మీనా, గణేష్, మహేష్, సంతోష్, హరికృష్ణ, గోపాలకృష్ణ, లత, రమ్య, జయ, మణి తదితర భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

## కిన్నెరసాని ప్రాజెక్ట్ నుండి వరద నీటి విడుదల



**పాల్వంచ(రూరల్), సెప్టెంబర్ 25, ప్రజా జ్యోతి :**మండలం పరిధిలోని కిన్నెరసాని ప్రాజెక్ట్ పూర్తి స్థాయి నీటి మట్టం 407 అడుగులు కాగా, ప్రస్తుతం నీటిమట్టం 405.80 అడుగుల వద్ద నమోదైంది. ప్రాజెక్ట్‌లోకి 25,000 క్యూసెక్కుల వరద నీరు వస్తుండగా, ఈ రోజు రాత్రి 9 గంటలకు 2 గేట్లు ఎత్తి 8,000 క్యూసెక్కుల వరద నీటిని దిగువకు విడుదల చేయనున్నట్లు ప్రాజెక్ట్ అధికారులు ప్రకటించారు.కిన్నెరసాని నది పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరిక జారీ చేశారు.

# ఆజ్ఞా చక్రానికి అధిష్టాన దేవత

- శ్రీ కాత్యాయని రూపంలో దర్శనం ఇచ్చిన దుర్గాదేవి

**అశ్వారావుపేట, సెప్టెంబర్ 25,ప్రజా జ్యోతి :** దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మొదటి మూడు రోజులు బాలా త్రిపురసుందరి, గాయత్రిదేవి, అన్నపూర్ణదేవి అలంకారంలో దర్శనమిచ్చిన దుర్గమ్మ..నాలుగో రోజు శ్రీ కాత్యాయనీ దేవిగా భక్తులను అనుగ్రహిస్తోంది. నియోజకవర్గ కేంద్రంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయం, శ్రీ కోదండ రామాలయం, గుర్రాల చెరువు గ్రామ శివారులోని స్వయంభుగా వెలసిన శ్రీ కనకదుర్గమ్మ ఆలయం, జంగారెడ్డిగూడెం రోడ్డులోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయం, డ్రైవర్స్ కాలనీ శ్రీ కనకదుర్గమ్మ ఆలయాలతో సహా పలు ఆలయాలలో భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



> అజ్ఞానాన్ని ఆపదలను దూరం చేసే స్వరూపిణి... కొలిచిన పుండరీకాక్ష.... సాయిబాబా ఆలయ అర్చకులు

అజ్ఞా చక్రానికి అధిష్టాన దేవత అయిన శ్రీ కాత్యాయని దుర్గ అజ్ఞా చక్రాన్ని జాగృతపరిచి ఏకాగ్రతను ప్రసాదిస్తుందని అందుకే కాత్యాయని అమ్మవారిని పూజిస్తే విద్యార్థులకు తెలివితేటలు పెరుగుతాయని, అవివాహితులు పూజిస్తే వివాహానికి ఎదురయ్యే ఆటంకాలు తొలగిపోతాయని, ఉత్తమ జీవిత భాగస్వామి లభిస్తారని అర్చకులు పుండరీకాక్ష తెలిపారు. కాత్యాయనుడు అనే మహర్షి తపస్సు ఆచరించి స్వయంగా అమ్మవారి తన ఇంట పుత్రికగా జన్మించేలా వరం కోరుకున్నారని అలా అమ్మవారు ఆ ఇంట జన్మించిందన్నారు కాత్యాయన మహర్షి కుమార్తె కాబట్టే కాత్యాయని అనే పేరు అమ్మవారికి వచ్చిందని, అభయ వరముద్రలతో పాటు ఖడ్గాన్ని, పద్మాన్ని ధరించి అమ్మ కనిపిస్తుందని అజ్ఞానాన్ని దహించే చిహ్నం పద్మమని, ఆపదలను ఎదుర్కొనేందుకు సూచనగా ఖడ్గం అమ్మవారి చెంత ఉంటుందన్నారు. ధర్మార్థ, కామ మోక్షాలకు అధికారిణి అయిన శ్రీ కాత్యాయని మహిషాసుర సంహారంలో దుర్గాదేవికి సహాయం చేస్తుందని స్కాందపురాణం తెలుపుతుందన్నారు. టిప్పిరెడ్డి జనార్దన్ రెడ్డి, మమత దంపతుల సహకారంతో భక్తులకు అన్న సమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ షిరిడి సాయి సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అమలు చేయాలి

- సీపీఎం మండల కార్యదర్శి మచ్చ రామారావు



**చర్ల, సెప్టెంబర్ 25(ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో గురువారం ఆనందకాలని గ్రామంలో వ్యవసాయ కార్మికుల జనరల్ బాడీ సమావేశం జరిగింది.ఈ సందర్భగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు జరిపి వ్యవసాయ కార్మికులకు పన్నెండు వేల రూపాయలు ఇవ్వాలని రైతు సంఘం మండల కార్యదర్శి మచ్చ రామారావు,తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బందెల చంటి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ కార్మికులకు హామీ ఇచ్చి అమలు చేయడం మరచిందని వారు విమర్శించారు. బడ్జెట్లో ఆరు వందల కోట్లు కేటాయించి కూలీలకు ఇవ్వలేదు అని ఉపాధి కూలీలకు చెల్లించవలసిన పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.అదే విధంగా వ్యవసాయ కార్మికులకు ఇందిరమ్మ ఇళ్లు మొదటి ప్రాధాన్యత ఇచ్చి మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కురుసం రాంబాబు, శ్యామల వెంకటేశ్వర్లు , కారం ముత్తయ్య, సోయం ధనమ్మ, కొరస శ్రీను, పూనం సత్యనారాయణ, పాల్గొన్నారు.

## బతుకమ్మ ఘాటు పరిశీలించిన ఎమ్మెల్యే



**టేకులపల్లి, సెప్టెంబర్25,ప్రజాజ్యోతి:** టేకులపల్లి మండలం గోల్య తండా గ్రామపంచాయతీ పరిధిలోని రామాలయం వద్ద గల బతుకమ్మ ఘాటును ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య స్వయంగా పరిశీలించారు. బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనబోతుండటంతో, వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా పారిశుద్ధ్య పనులు సహా పండుగకు కావలసిన అన్ని ఏర్పాట్లు తక్షణమే చేపట్టాలని ఆయన అధికారులు సూచించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలని ఎమ్మెల్యే ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు కోరం సురేందర్,ఎంపీడీవో మల్లేశ్వరి,ఏఈ నవీన్, సీఐ సత్యనారయణ , ఎస్సె రాజేందర్ , ఎంపీ ఓ గాంధీ, ఈది గణేష్, మాజీ సర్పంచ్ ఇస్లావత్ రెడ్డి నాయక్,బోడ మంగీలాల్ (ఆత్మ కమిటీ చైర్మన్), సంజయ్ ,సర్దార్,రవి, మధు రెడ్డి, సైదులు ,జి.మోహన్రావు,తులసి రామ్, హనుమంతు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## గర్వించదగిన మహోన్నత గాయకుడు ఎస్.పీ. బాలసుబ్రమణ్యం



**పాల్వంచ(రూరల్),సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి):** భారతదేశం గర్వించదగిన మహోన్నత గాయకుడు ఎస్.పీ.బాలసుబ్రమణ్యం అని వర్ణిస్తూ ఆయన వర్ధంతి సందర్భంగా పాల్వంచలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.కాసిం మెగా ఈవెంట్స్, భాష శ్రీ వెంకటేశ్వర కళానాట్యమండలి ఆధ్వర్యంలో గురువారం స్థానిక మున్సిపల్ రోడ్‌లో బాలసుబ్రమణ్యం పాటల కచేరి జరిగింది.జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైన ఈ కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ – బాలసుబ్రమణ్యం తన గానంతో తెలుగు రాష్ట్రాలను ఉర్రూతలూగించారని,వేలాది మంది కళాకారులను ప్రోత్సహించి వారిని గాయకులుగా తీర్చిదిద్దిన మహోన్నత వ్యక్తి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల, ఎస్.కె.కాసిం, ఎస్.కె. భాషా,పాకాలపాటి రోశయ్య చౌదరి,వేముల కొండలరావు,రసూల్,సిర్దు, మౌలా,మహబూబ్,వసంత్, మోహన్,రాంబాబు, టీఆర్ఎస్ నాయకులు మంతపురి రాజు గౌడ్,సింధు తపస్వి,కాంగ్రెస్ నాయకులు పైడిపల్లి మహేష్,ఎస్వీఆర్కే ఆచార్యులు,వై. వెంకటేశ్వర్లు, కాపర్తి వెంకటాచారి,ఎస్కే చాంద్ పాషా,డిష్‌నాగేశ్వరరావు,సందు ప్రభాకర్,ధర్మసోత్ ఉపేందర్ నాయక్,పాతూరి రామ్మోహన్ రెడ్డి,సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## సకాలంలో పంటలు నమోదు చేసుకోండి

- ఏ.ఈ.ఓ వ్యవసాయ విస్తరణాధికారి గౌస్.



**జూలూరుపాడు ,సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మం డలం వ్యవసాయ విస్తరణ అధికారి గౌస్ రైతులకు విజ్ఞప్తి చేస్తున్నారు రైతులు పండించే ప్రత్తి పంటలను ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల్లో అమ్మాలంటే వారి పంటలను తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని తెలియజేస్తున్నారు. డి సి ఎస్ సర్వేలో నమోదు చేసుకోకపోతే పంటని అమ్ముకోవటం క ష్టంగా మారుతుందని అంటున్నారు అందు వల్ల సకాలంలో రైతులు వారు వేసిన వరి ,ప్రత్తి పంటలతో పాటు ఇతర పంటలు రైతు వేదిక ల వద్దకు వెళ్లి పంటలను న మోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. పంటల నమోదు ప్రక్రియ ఈ నెల సెప్టెంబర్ 30 వరకు ఉంటుందని ఆయన ఒక ప్రకటనలో తెలియజేశారు. 30 తారీకు తర్వాత నమోదు చేసుకునే అవకాశం లేదనీ తర్వాత ఇబ్బందులు పడాల్సి వస్తుందని తెలియజేస్తున్నాను.

## ఐటీడీఏ పరిధిలోని ఉన్న హాస్టల్ వర్కర్ల జీతాలు చెల్లించాలి

- ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్యు)డిమాండ్
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి జె.గణేష్



**టేకులపల్లి, సెప్టెంబర్25,ప్రజాజ్యోతి:** పాఠశాలలు, గిరిజన సంక్షేమ హాస్టల్స్, పోస్టుమెట్రిక్ హాస్టల్స్, మోడల్ స్కూల్ పనిచేస్తున్న డైలీ వేజ్ వర్కర్స్, ఔట్సోర్సింగ్ వర్కర్స్, కాంట్రాక్ట్ వర్కర్స్ సెప్టెంబర్ 12 నుంచి తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ నిరవదిక సమ్మె చేపట్టారు. ఈ నిరవధిక సమ్మె చేపట్టి 13వ రోజు చేరుకుంది. వర్కర్స్ వారి డిమాండ్ల కోసం సమ్మె చేయడం వల్ల హాస్టల్ విద్యార్థులు చదువు కొనసాగించలేక ఇంటికి పరిమితం కావలసిన పరిస్థితి నెలకొంది. కార్మికుల సమ్మె వల్ల హాస్టల్ నిర్వహణ ఆగిపోవడంతో విద్యార్థులకు భోజనం అందక పస్తులు ఉండవలసిన పరిస్థితి నెలకొంది. దీంతో విద్యార్థులు ఇంటి బాట పట్టారు. డైలీ వేజ్ వర్కర్స్ కు 6 నెలల నుండి, ఔట్సోర్సింగ్ వర్కర్కు 10 నెలల నుండి జీతాలు చెల్లించలేదు. కారణంగా ఐటీడీఏ పరిధిలోని హాస్టల్లో పనిచేసే ఔట్సోర్సింగ్,కాంట్రాక్ట్, డైలీ వేజ్ వర్కర్లు సమ్మెబాట పట్టారు. దీనివల్ల హాస్టల్ నిర్వహణ నిలిచిపోయింది. విద్యార్థులకు ఆహారం అందుక ఒక్కొక్కరుగా ఇంటిదారి పట్టారు. సెప్టెంబర్ 21 నుండి పాఠశాలకు, కళాశాలలకు. 28 ప్రభుత్వం సెలవులు ప్రకటించారు. సెలవులకు వారం ముందస్తుగానే వర్కర్స్ సమ్మె వల్ల విద్యార్థులు ఇంటిదారి పట్టారు. దీంతో ఏజెన్సీలోని విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సమ్మె చేస్తున్న వర్కర్స్ డిమాండ్ పరిష్కరించి విద్యార్థులకు న్యాయం చేయాలనీ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం కోరారు.

## అంబేద్కర్ విగ్రహాలపై భౌతిక దాడులకు నిరసనగా పాలాభిషేకాలు



**కొత్తగూడెం,సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి):** కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ విగ్రహానికి పాలాభిషేకం శుద్ధికరణ కార్యక్రమాన్ని గురువారం బి.ఆర్ అంబేద్ర బాబు జగ్జీవన్ వారసుల ఐక్య వేదికవ్యవస్థాపకులు రాంబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా ప్రతి మండలంలో ఈ ఒక కార్యక్రమం జరగబోతుంది అంబేద్కర్ వాదులైనటువంటి మనం అంబేద్కర్ ఇచ్చిన హక్కులని కాపాడుకోలేక సాధించుకోలేక విచ్ఛిన్నంగా ఎన్నో కుల సంఘాలుగా ఏర్పడి మరి పాలకులకు మనం వంద పాడుతున్న కార్యక్రమం అంబేద్కర్ విగ్రహాలపై దాడులు జరుగుతున్న కనీసం కి మనం రోడ్ల మీదికి వచ్చి మన ఆత్మగౌరవం మీద అంబేద్కర్ విగ్రహాల మీద భౌతిక దాడులు చేస్తున్న వాళ్లని చట్టప్రకారం శిక్షించాలని చెప్పి కూడా పోరాటాలు చేయడం మర్చిపోవడం జరిగినది కావున డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాబు జగ్జీవన్ రావు వారసుల ఐక్యవేదిక తరపున ఖమ్మం జిల్లా వైరా 14వ వార్డు శాంతినగర్లో ఉన్న అంబేద్కర్ యుగంపై కొంతమంది దుండగులు విగ్రహం పెట్టిన స్థలాన్ని కబ్జా చేయడం కొరకు విగ్రహం పై దాడులు చేస్తే అక్కడున్నటువంటి అంబేద్కర్ వారసులు నెత్తిన నోరు పెట్టుకుని చెప్పిన చట్టం కనీసంకి వారిని ఇంతవరకు గుర్తించకపోవడం ఏమైనా చర్య వారిని గుర్తించి ఆ విగ్రహం స్థానంలో ప్రభుత్వమే విగ్రహాన్ని ఏర్పాటు చేసి వారిపై ఎస్సీ,ఎస్టీ కేసులు నమోదు చేయాలని అన్నారు.ఈ ఒక్క కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా అంబేద్కర్ వాదులు ఒక్క తాటి పైకి తీసుకురావడం కోసం పునుక్కున్నామన్నారు.ఈ కార్యక్రమానికి షెడ్యూల్ కులాల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపకులు బొమ్మెర శ్రీనివాస్ మాదిగ,అల్లూరి సాంబశివరావు, కుంపటి నాగరాజు,మెంతిన సమ్మయ్య, చదలవాడ సూరి తదితరులు పాల్గొన్నారు.

## రేగళ్ల పెద్దతండాలో ఉచిత కంటి వైద్య శిబిరం

- శరత్ మాక్స్ విజన్ ఖమ్మం ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు,ఆపరేషన్లు



**కొత్తగూడెం,సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి):**మండలంలోని రేగళ్ల పెద్దతండా గ్రామ పంచాయతీ ఆశ్రమ పాఠశాలలో గురువారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. బిఆర్ఎస్ పార్టీ మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ లావుడ్య పూర్ణ సహకారంతో, ఖమ్మం శరత్ మాక్స్ విజన్ కంటి స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో డాక్టర్ దేవేందర్ నేతృత్వంలో నిర్వహించారు.ఈ సందర్భంగా పూర్ణ మాట్లాడుతూ మా గిరిజన ప్రాంతంలో ఇలాంటి సేవా కార్యక్రమం జరగడం నా అదృష్టం అని 160 మంది గ్రామస్థులు కంటి పరీక్ష చేయించుకోవడం, వారిలో 6 మంది నిరుపేదలకు ఉచిత ఆపరేషన్ సదుపాయం కల్పించడం నిజంగా ఆనందకరం అన్నారు. ఆరుగురు రోగులను ఖమ్మం హాస్పిటల్ కు ఉచిత రవాణా సదుపాయంతో పంపినట్లు అయన తెలిపారు. అనంతరం డాక్టర్ దేవేందర్ మాట్లాడుతూ మారుమూల ప్రాంతంలో మేము సేవ చేయడానికి అవకాశం ఇచ్చిన పూర్ణకి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ మాజీ ఉపసర్పంచ్ నూనావత్ శ్రీను, లావుడ్య రామకృష్ణ, గూగులోత్ పులియ నాయక్, సెక్రటరీ ఇస్మాయిల్, యూత్ నాయకులు బానోత్ అనిల్, లకవత్ సుమన్, నూనావత్ దేవేందర్, నూనావత్ జోగేందర్, ధారవత్ గణేష్‌తో పాటు గ్రామ పెద్దలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై లారీ బోల్తా



**చంద్రుగొండ సెప్టెంబర్ 25 ప్రజా జ్యోతి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం జాతీయ రహదారిపై అయ్యన్నపాలెం మూలమలుపు వద్ద బుధవారం రాత్రి తెల్లవారుజామున విజయవాడ నుంచి భద్రాచలం వైపు వెళుతుండగా లారీ డివైడర్ను డి కొట్టి బోల్తా పడ్డది. ఈ ప్రాంతంలో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి అని కొన్ని సందర్భాలలో వాహనాలు రోడ్డు పక్కన ఉ న్న గృహాల్లోకి దూసుకు వెళ్లి ప్రమాదాలు జరిగిన సందర్భాలు కోకొల్లలు లో ఉన్నాయి. విద్యుత్ దీపాలు మరియు హెచ్చరిక బోర్డులు లేకపోవడం వలన ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని గ్రామస్థులు తెలియజేయడం జరిగింది. నివారణకు అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## విద్యార్థుల తల్లిదండ్రులతో ఆత్మీయ సమ్మేళనం



**టేకులపల్లి,సెప్టెంబర్25,ప్రజాజ్యోతి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలోని జూనియర్ కళాశాలలో విద్యనభ్యసించే విద్యార్థుల, కళాశాలల ప్రగతి నివేదికను వారితల్లిదండ్రులకు అందించాలనే ఉద్దేశ్యం తో ఎంతో ప్రతిష్టాత్మకంగా ఒకే సారి 26వ తేదీ గురువారం విద్యార్థుల తల్లి దండ్రుల – అధ్యాపకుల సమావేశం ఏర్పాటు చేయదలచినది ఇందులో భాగంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల టేకులపల్లిలో 26వ తేదిన ఉదయం 10 గంటల 30నిమిషాలకు విద్యార్థుల తల్లిదండ్రులచే ఆత్మీయ – సమ్మేళనం ఎర్పాటు చేయడమైనది అని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ బి.సులోచన రాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వారి తల్లిదండ్రులతో వచ్చి విద్యార్థుల ప్రగతి నివేదికలనూ తెలుసుకొని విద్యార్థుల, కళాశాల సూచనలను అందించే వలసిందిగా కోరడం పత్రికాముఖంగా పురోభివృద్ధి కొరకు సలహాలు కోరడమైనది వారు తెలిపారు.

# ఘనంగా జరుగుతున్న ఐదవ రోజు.. అట్ల బతుకమ్మ వేడుకలు

- బతుకమ్మ పాటలతో హోరెత్తిన గ్రామాలు
- తీరొక్క పూలతో పూజలు
- బతుకమ్మ వేడుకలను ప్రారంభించిన ఎమ్మెల్యే కోరం





**టేకులపల్లి, సెప్టెంబర్ 25,ప్రజాజ్యోతి :** బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు బతుకమ్మ ఉయ్యాలో.. అంటూ గురువారం సాయంత్రం ఐదవ రోజు పూల బతుకమ్మ వేడుకలు' ఘనంగా ప్రారంభం అయ్యాయి. ఐదో రోజు వేడుకల్లో భాగంగా తంగేడు, గునుగు, బంతి, పట్నం బంతి, పట్టుకుచ్చు, తామర పువ్వు, గుమ్మడి పువ్వులతో బతుకమ్మలను అందంగా అలంకరించారు. టేకులపల్లి మండలం కేంద్రంలోని రామాలయ ప్రాంగణం, బొడ్రాయి బజార్, బస్టాండ్ సెంటర్లలో మహిళలు ఒకచోట చేరి 'ఒక్కేసి పువ్వేసి సందమామ ఒక్క జాములో సందమామ 'చిత్తు చిత్తూల బొమ్మ శివుని ముద్దుల గుమ్మా.. అందాల బొమ్మ దొరికెనమ్మో ఈ వాడలోన' అంటూ బతుకమ్మ పాటలతో హోరెత్తించారు. అయితే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోరం కనకయ్య హాజరై ఐదో రోజు ఎంగిలిపువ్వు బతుకమ్మను ప్రారంభించి మహిళలతో కలిసి ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆనందంగా చిందులు వేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఇస్లావత్ రెడ్యా నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ఐడిఓసి లో ఘనంగా అట్ల బతుకమ్మ సంబరాలు



**కొత్తగూడెం కలెక్టరేట్, సెప్టెంబర్ 25, ప్రజా జ్యోతి:**దసరా సంబరాల్లో భాగంగా ఐదవరోజైన అట్ల బతుకమ్మ వేడుకలను గురువారం ఐడిఓసి కార్యాలయ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని రెవెన్యూ , సివిల్ సప్లై శాఖల ఆధ్వర్యంలో సమిష్టిగా నిర్వహించగా, కార్యాలయ ఆవరణ బతుకమ్మ పాటలతో పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది.మహిళా ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని సంప్రదాయ వస్త్రధారణలో సాంప్రదాయ పూల బతుకమ్మలను అలంకరించి, భక్తి శ్రద్ధలతో పూజలు చేసి, బతుకమ్మ చుట్టూ నృత్యాలు చేస్తూ ఘనంగా నిర్వహించారు, ఈ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ అనేది తెలంగాణ ఆడబిడ్డల సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ, పూల పండుగను తరతరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉంది అని అన్నారు. ఇలాంటి పండుగలు మహిళల ఐక్యతకు, సాంప్రదాయాల పరిరక్షణకు ప్రతీకలుగా నిలుస్తాయి అని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదరపు కలెక్టర్ విద్యా చందన, తహసిల్దార్లు గన్యా , భగవాన్ రెడ్డి, స్వర్ణ లతా, స్వాతి బిందు, ఐడిఓసి అధికారులు, ఉద్యోగులు, సహకార సంఘాల ప్రతినిధులు, స్థానిక మహిళా సంఘాలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## యస్.ఆర్ జనహితలో ఘనంగా ఐదవ రోజు అట్లబతకమ్మ



**కొత్తగూడెం, సెప్టెంబర్ 25(ప్రజాజ్యోతి):**జి.యస్.ఆర్. ట్రస్ట్ చైర్మన్ డా.గడల శ్రీనివాసరావు నిర్వహిస్తున్న బతుకమ్మ వేడుకలు జనహిత ప్రాంగణంలో ఐదవ రోజు అట్లబతకమ్మ ఘనంగా నిర్వహించరు. గ్రౌండ్ లో వర్షాని సైతం లెక్కచేయకుండా తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చుకొని తీసుకొని వచ్చిన మహిళలు, విద్యార్థులు,చిన్నపిల్లలు ఉత్సాహంగా అధిక సంఖ్యలో పాలుగొని ఆట, పాటలతో బతుకమ్మ పూజించరు.రోజుకొక్క ఉత్తమ బతుకమ్మకు ఒక పట్టుచీర, నాలుగు చీరలను తొమ్మిదవ రోజు డా. గడల. శ్రీనివాసరావు చేతుల మీదుగా బహుమతులను అందజేస్తాని డా.జి.యస్. ఆర్.చారిటబుల్ ట్రస్ట్ నిర్వాకులు మోదుగు జోగా రావు, చంద్రగిరి అంజి బాబు,ఆరెల్లి.శ్రీనివాస్ తెలిపారు.

## ఆడపడుచుల ఆనందాల పండుగ బతుకమ్మ : గ్రంథాలయ చైర్మన్ వీరబాబు



**కొత్తగూడెం,సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి):** జిల్లా గ్రంథాలయంలో బతుకమ్మ సంబరాలను గురువారం గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. పూలతో దేవుడిని కొలవడం పరిపాటి కానీ పూలనే దేవతగా పూజించడం బతుకమ్మ ప్రాశస్త్యమని, ఆడపడుచుల ఆనందాల పండుగ బతుకమ్మ అని ఈ సందర్భంగా గ్రంథాలయ చైర్మన్ అన్నారు. ఇది ప్రకృతికి సంబంధించిన పండుగని అందరూ జరుపుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రామచంద్ర డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పద్మ జిల్లా గ్రంథాలయ కార్యదర్శి కే.కరుణ కుమారి , గ్రంథ పాలకురాలు జీ మణిమృదుల ,ఐ వై ఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ జర్పుల ఉపేందర్, అడ్వకేట్ ఉషారాణి, శాఖ గ్రంథ పాలకులు బి వాణి, గీత ,ఈశ్వరి, మోదుగుల జోగారావు, లక్ష్మీదేవిపల్లి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఈశ్వర్, అతిథులుగా విచ్చేసి కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. స్త్రీలంతా కలిసి ఆడి పాడారు. ఈ కార్యక్రమానికి రేడియో వ్యాఖ్యాత, కవయిత్రి, ప్రభుత్వ ఉపాధ్యాయుని అయిన కళ్యాణి తురుమెళ్ళ చక్కని వ్యాఖ్యానం అందించి బతుకమ్మ ప్రాసస్త్యాన్ని తెలిపారు. సద్దుల బతుకమ్మ పండుగ వాతావరణాన్ని తలపించేలా ఏర్పాట్లు చేశారు.


## గ్రంథాలయంలో బతుకమ్మ సంబరాలు

**టేకులపల్లి,సెప్టెంబర్ 25,ప్రజాజ్యోతి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు ఆదేశాల మేరకు టేకులపల్లి కేంద్రంలోని గ్రంథాలయంలో గ్రంథ పాలకుడు నాగన్న ఆధ్వర్యంలో గురువారం బతుకమ్మ వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఐదవ రోజున బతుకమ్మకు నైవేద్యంగా అట్లు సమర్పిస్తారు. ఉప్పుడు బియ్యం నానబోసి, వాటిని రుబ్బి అట్లు పోసి.. బతుకమ్మల వద్ద నైవేద్యంగా పెడతారు. సాయంత్రం నుండి రాత్రి వరకు ఆడపడుచులు తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టేలా పాటలు పాడుకుంటూ బతుకమ్మ ఆడి, ఆ అట్లను ఒకరికి ఒకరు వాయినంగా ఇచ్చుకుంటారు. ఇక ఐదవ రోజున కొన్ని ప్రాంతాల్లో బతుకమ్మను ఐదు అంతస్తుల్లో పేర్చుతారు. ఈ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని బతుకమ్మ పాటలకు నాట్యాలు చేసి బతుకమ్మ సంబరాలను విజయవంతం చేశారు.



భర్త గల్లంతై 38 రోజులు దాటినా ఎలాంటి సమాచారం ఇవ్వకుండా పోలీసులు నిశ్శబ్దం పాటించడం భార్య త్రివేణిని కృంగదీస్తోంది. "పోలీస్ సారూ నా భర్త జాడ చెప్పరు" అంటూ అధికారులను మళ్ళీ మళ్ళీ వేడుకున్నా, ఎవరూ స్పందించకపోవడంతో ఆమె ఆవేదన ఆకాశాన్ని తాకుతోంది. ఆగస్టు 18 న చుంచుపల్లి మండలానికి చెందిన ఉరుమ రామ్మూర్తి రహస్యంగా అదృశ్యమైన ఘటన స్థానికంగా కలకలం రేపుతోంది. కేసు ఎఫ్ఐఆర్ అయినప్పటికీ దర్యాప్తు పేరుతో పోలీసులు మాటలు మాత్రమే చెప్పి కాలం గడుపుతున్నారు. దీంతో గల్లంతైన రామ్మూర్తి బ్రతికే ఉన్నాడా? లేక మరేదైనా అనర్థం జరిగిందా? అన్న అనుమానాలు ముసురుకుంటున్నాయి.

● భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ప్రజాజ్యోతి



# భర్త జాడ చెప్పని పోలీసులు...

# భార్య ఆవేదన...?

- 38 రోజులు గడిచినా జాడ లేని రామ్మూర్తి
- అప్పు వివాదం వెనుకే గల్లంతా?
- సిడిఆర్ లో కాల్స్ లేవని పోలీసుల వాదన
- నిర్లక్ష్య దర్యాప్తుపై భార్య ఆవేదన
- రామ్మూర్తి జాడపై ముసురుకున్న పలు అనుమానాలు



### ఇలా మాయమయ్యాడు..

చుంచుపల్లి మండలానికి చెందిన ఉరుమ రామ్మూర్తి (46), అనపురెడ్డి పల్లి ఇరిగేషన్ విభాగంలో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్నారు. గత ఆగస్టు 17వ తేదీ రాత్రి ఆయన ఇంట్లో ఉండగా ఓ మహిళ వచ్చి వాగ్వాదానికి దిగింది. తదుపరిగా అక్కడి నుండి వెళ్ళిపోయి కొద్ది సేపటికే ఫోన్ చేసి రామ్మూర్తిని బయటకు రావాలని ఒత్తిడి చేసింది. తెలిసిన వ్యక్తులే కాల్ చేసినందువల్ల రామ్మూర్తి ఇంటి బయటికి వెళ్లి మండలంలోని బిల్డింగ్ బ్లాక్ స్కూల్ వద్ద కొందరితో మాట్లాడారు. అక్కడ నలుగురు వ్యక్తులు, ఆ మహిళతో కలిసి రామ్మూర్తిపై ఒత్తిడి తీసుకొచ్చారని ఆయన భార్య త్రివేణి చెబుతోంది. ఆ రాత్రే ఇంటికి తిరిగి వచ్చిన రామ్మూర్తి తీవ్ర మానసిక ఆవేదనకు గురయ్యారని ఆమె వాపోయింది. ఈ వివాదానికి కారణం.. రామ్మూర్తి, భార్య త్రివేణి కలిసి ఆగస్ట్ మొదటి వారంలో ఓ కానిస్టేబుల్ భార్య వద్ద నుండి 30 వేల రూపాయలు అప్పు తీసుకోవడమే. వారం వారం వడ్డీతో చెల్లిస్తామని తీసుకున్న ఈ డబ్బులతో పాటు, చిన్న చిన్న అప్పులు తిర్చడం, ఇంటి అవసరాల కోసం మణుగూరు ఎస్బీఐ బ్రాంచ్ లో రూ. 7.50 లక్షల లోన్ కూడా తీసుకున్నారు. ఆగస్టు 15, 16, 17 తేదీలలో బ్యాంకు సెలవులు కావడంతో డబ్బు డ్రా చేయలేక పోయారు. ఈ క్రమంలోనే ఆగస్టు 17 వ తారిఖు రాత్రి ఆ సంఘటన జరగడంతో, మరుసటి రోజు (ఆగస్టు 18) ఉదయం భార్యాభర్తలు ఇద్దరూ కలిసి మణుగూరు ఎస్బీఐ బ్రాంచ్ కి వెళ్లారు. అక్కడ సరిగ్గా ఉదయం 11 గంటలకు త్రివేణి ఫోన్ రింగ్ అయ్యింది. ఆమె లేపకపోవడంతో వెంటనే రామ్మూర్తి ఫోన్ మోగింది. ఆయన కాల్ లేపగానే "డబ్బులు ఇస్తావా లేదా? వెంటనే బయటికి రా" అంటూ ఒక మహిళా స్వరం వినిపించిందని భార్య చెబుతోంది. దాంతో త్రివేణిని బ్యాంకులో వదిలేసి రామ్మూర్తి బయటికి వెళ్లిపోయి అప్పటి నుండి తిరిగి మాయం అయ్యాడు.

## విచారణ పై నిలిచినా ప్రశ్నలు..

- 38 రోజులు గడిచినా రామ్మూర్తి ఆచూకీ ఎందుకు బయటపడలేదు?
- రామూర్తి భార్య చెప్పినట్లుగా ఫోన్ కాల్స్ వచ్చి ఉంటే సిడిఆర్ లో ఎలాంటి రికార్డులు లేకపోవడం ఎలా?
- మణుగూరు – చుంచుపల్లి పోలీసులు కేసు తీసుకోవడంలో పది రోజులపాటు ఒకరిపై ఒకరు నెట్టేసిన నిర్లక్ష్యం వెనుక కారణం ఏమిటి?
- అప్పు ఇచ్చిన కానిస్టేబుల్ భార్యపై ఆరోపణలు ఉన్నా, ఫిర్యాదు కాపిలో ఆమె పేరు రాసిన ఇప్పటివరకు ఆమెను నామ మాత్రంగానే ఎందుకు విచారించారు?
- సాధారణ ఉద్యోగి అదృశ్యం అయినా పోలీసులు సీరియస్ గా స్పందించక పోవడం.. ఇది విచారణలో వైఫల్యమా? లేక ఎవరినో కాపాడే ప్రయత్నమా?
- అసలు ఇది కేవలం రూ. 30 వేల కోసం జరిగిన పరిణామమేనా ? లేదా ఇందులో మరో కోణం ఏమైనా దాగి ఉందా?

### ఎఫ్ఐఆర్ కు 10 రోజులు..?

భర్త తిరిగి రాకపోవడంతో త్రివేణి ఆ పరిసర ప్రాంతాలలో వెతక సాగింది. అయితే అదే రోజు మధ్యాహ్నం సుమారు రెండున్నర గంటల సమయంలో భర్త కోసం ఆందోళనతో వెతుకుతున్న త్రివేణికి రామ్మూర్తి ఫోన్ నుండి కాల్ వచ్చింది. ఆ కాల్ లో రామ్మూర్తి "మనం తీసుకున్న 30 వేల రూపాయల కారణంగా వీళ్లు నన్ను బతకనివ్వడం లేదు. వీళ్ళు మాట్లాడుతున్న మాటలతోనే నాకు చచ్చిపోవాలనిపిస్తోంది. మన కొడుకును నువ్వు జాగ్రత్తగా చూసుకో బేబీ..." అంటూ చెప్పి ఫోన్ కట్ చేశాడు. ఈ మాటలు విన్న త్రివేణి తీవ్ర భయంతో వణికిపోతూ వెంటనే పోలీస్ స్టేషన్ కు పరుగు పెట్టింది. అక్కడికి ఎంతో ఆవేదనతో వెళ్ళిన ఆమెకు ప్రతిస్పందనగా ఫిర్యాదు పరిధి మాది కాదు అన్న సమాధానం ఎదురయ్యింది. "మీరు చుంచుపల్లి మండలానికి చెందిన వారు కాబట్టి అక్కడ కేసు ఇవ్వాలి" అంటూ మణుగూరు పోలీసులు ఆమెను వెళ్ళగొట్టారు. తిరిగి చుంచుపల్లి వెళ్తే అక్కడి పోలీసులు "అతను కనిపించకుండా పోయింది మణుగూరులో కాబట్టి అక్కడే కేసు ఇవ్వాలి" అంటూ మళ్ళీ తిరస్కరించారు. ఇలా పది రోజులపాటు స్టేషన్ల మధ్య తిప్పలు పడిన త్రివేణి చివరికి ఆగస్టు 29న మణుగూరు పోలీస్ స్టేషన్ లో ఎఫ్ఐఆర్ నమోదు చేయించగలిగింది.

### 38 రోజులు దాటింది.. బ్రతికే ఉన్నాడా..?

ఆగస్ట్ 18 న అదృశ్యమైన వ్యక్తి నేటికి 38 రోజులు గడుస్తున్న అతని అచూకి లభించలేదు. అప్పటి నుండి ఇప్పటివరకు పోలీసులు కనీసం ఎటువంటి స్పష్టమైన సమాచారం ఇవ్వలేదని త్రివేణి వాపోతుంది. కావాలనే అధికారులు ఈ వ్యవహారాన్ని వాయిదా వేస్తున్నారని ఆమె అవేదన చెందుతోంది. అంతేకాక అప్పు ఇచ్చిన కానిస్టేబుల్ కుటుంభం నుండే ముప్పు ఫోన్ కాల్స్ వస్తున్నాయని, "నువ్వు ఎక్కడికెళ్తావో వెళ్ళు.. నాకు ఏం చేయాలో బాగా తెలుసు" అంటూ బెదిరిస్తున్నారని ఆమె ఆరోపిస్తోంది. ఈ సంఘటనపై స్థానిక ప్రజలు కూడా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. "ఒక మనిషి, అందులోనూ ప్రభుత్వ ఉద్యోగి కనిపించకపోతే కనీసం ఆయన జాడ కనుక్కోవడం పోలీసుల బాధ్యత కాదా?" అని ప్రశ్నిస్తున్నారు. దీంతో రామ్మూర్తి బ్రతికే ఉన్నాడా? లేక మరేదైనా అనర్థం జరిగిందా? అన్న అనుమానాల్లో విలవిలలాడుతున్న కుటుంబానికి కనీసం ధైర్యం చెప్పడంలోను పోలీసులు విఫలం అయ్యారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

## సిడిఆర్ లో ఎలాంటి డేటా లేదు...

### నాగబాబు (మణుగూరు సిఐ)



బాధితురాలు ఆరోపించిన ప్రకారం కాల్ డేటా పరిశిలిస్తే ఆగస్ట్ 17, 18 నాడు రామూర్తి ఫోన్ కు అస్సలు ఎవ్వరి నెంబర్ నుండి ఫోన్ రాలేదు. ఆ రెండు రోజులు కేవలం సిమ్ కంపని నుండి రెండు ఎస్ఎంఎస్ లు మాత్రమే వచ్చాయి. అతనిది చిన్న 2జి ఫోన్ కావడంతో సిడిఆర్ (కాల్ డీటెయిల్స్ రికార్డ్), లొకేషన్ ట్రేస్ అవుట్ చేయడం కష్టంగా ఉంది. అయిన సరే మా బృందం ఈ మిస్సింగ్ కేసుపై పూర్తి స్థాయిలో దర్యాప్తు కొనసాగిస్తుంది. తప్పనిసరి ఈ కేసు విషయంలో నిజానిజాలు బయటపెడుతాం.